

మధ్యాహ్నానికే మూతపడ్డ అంగన్వాడి కేంద్రాలు

03



కియా పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన డివిజి

03


# మనం

## అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా

బుధవారం | ఫిబ్రవరి 08 | 2023 | పేజీలు 08





# మేము పని లేక వచ్చామా..?

తమషాలు చేస్తున్నారా...

హెచ్ఎంపై ఆగ్రహం డిఇఓ

సరైన సమాధానాలు చెప్పు

మేము ఇక్కడికి పని లేకుండా వచ్చామా..? తమాషాలు చేస్తున్నారా..? మీ నుంచి సరైనటువంటి సమాధానాలు లేవు.. అంటూ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలి పై శ్రీ సత్య సాయి జిల్లా విద్యాశాఖధికారి మీనాక్షి తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసారు. మంగళవారం ముదిగుబ్బ మండలంలో జిల్లా విద్యాశాఖ అధికారి మీనాక్షి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నాడు-నేడు పనుల కింద నిర్మాణంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని తరగతి గదులు అసంపూర్తిగా ఉన్నాయి.

02



# రిజిస్ట్రార్ కార్యాలయమా..? లేకా వైసీపీ కార్యాలయమా..?

కోర్టు ఆదేశాలున్నా.. రిజిస్ట్రేషన్లు ఎలా చేస్తారు

- భూదోపిడీని కూడా సంఘసేవ చేస్తున్నట్లు ఎమ్మెల్యే చెబుతున్నారు
- ధర్మవరంలో నాలుగేళ్లుగా భూ దోపిడీకి హద్దే లేకుండా పోయింది
- ఈ భూ దోపిడీని ఆపేందుకు ఏ స్థాయికైనా వెళ్తాం

- బాధితులు ధైర్యంగా ముందుకు వచ్చి చెప్పాలి.. నేను అండగా ఉంటా
- భూ దోపిడీ, అక్రమ రిజిస్ట్రేషన్లపై నిప్పులు చెరిగిన పరిటాల శ్రీరామ్

ధర్మవరంలో ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం.. వైసీపీ కార్యాలయంగా మారిందని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న కాలనీల్లో జరుగుతున్న రిజిస్ట్రేషన్ల మీద ఆయన తీవ్రంగా స్పందించారు.

2



03

# లేపాక్షి ఆలయాన్ని సందర్శించిన జీ20 విదేశీ ప్రతినిధులు

- ఆలయ ప్రాశస్త్యం, శిల్పకళ సంపద, దేవాలయ నిర్మాణం తదితర వివరాలను జీ20 విదేశీ ప్రతినిధులకి తెలియజేసిన ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా ప్రతినిధులు

జామ చెట్లకు నిప్పు పెట్టిన దుండగులు మిగతా 02

గుర్తు తెలియని వ్యక్తి మృతి. 07

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి మిగతా 06

ఈ క్రాప్ బుకింగ్ పంటను పరిశీలించిన జిల్లా కలెక్టర్.. 04

సైకిల్ రావాలంటే.. సైకో పోవాలి.. జగన్ పోవాలంటే... చంద్రబాబు రావాలి... మిగతా 04

పరిటాల శ్రీరామ్ పై కేసును కొట్టివేసిన న్యాయస్థానం మిగతా 02

# మేము పని లేక వచ్చామా..?



పై కప్పు పెచ్చులూడిన దృశ్యం

**ముదిగుబ్బ, ఫిబ్రవరి 07, మనం న్యూస్ :**

దీనికి మీరు ఏం సంజాయిషి ఇస్తారంటూ పాఠశాల హెచ్ఎం ప్రధానోపాధ్యాయులు పై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు.. మేము పని లేక ఇక్కడికి వస్తున్నాం అనుకున్నారా... ఎప్పుడూ మీ నుండి సరైన సమాధానం మాకు రావట్లేదు అంటూ తీవ్ర అసహన వ్యక్తం చేశారు. అంతేకాకుండా పాఠశాలలో పదవ తరగతి తరగతి గదిలోని పైకప్పు పెచ్చులు ఊడిపోయి సుమారు మూడు నెలలు కావస్తున్నా ఇంతవరకు వాటి మరమ్మతుల గురించి పట్టించుకోలేదని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై వివరణ ఇవ్వాలని చెప్పిగా సరైన సమాధానం రాలేకపోయిందన్నారు. ఇలాగే ఉంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటారని ఆమె హెచ్చరించారు అనంతరం స్థానిక కస్తూర్బా బాలికల పాఠశాల నందు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె పాఠశాల నిర్వహణ, ఉపాధ్యాయుల పనితీరుపై ఆరా తీశారు. అనంతరం రికార్డులను తనిఖీ చేశారు. వంటగది తరగతి గదులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఇచ్చిన ట్యాబ్లులుపై అవగాహన కల్పించడంలో విఫలమయ్యారని దీనితో విద్యార్థులకు ట్యాబ్‌లలో బోధన ఎలా సాగుతుందని ప్రశ్నించారు. ఉపాధ్యాయులకు కూడా ట్యాబులు ఇవ్వకపోతే ఎలా..? అన్నారు. వాటి అవగాహన కార్యక్రమాలు ఏ విధంగా చేపడతారని ఆమె అసహనం వ్యక్తం చేశారు. అనంతరం వంటగదిలో సరైన పరిశుభ్రత పాటించడం లేదని అలాగే భోజనం నాణ్యమైనదిగా చేయడం లేదని ఆరోపణలు వస్తున్నాయని ఇదే కొనసాగితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం జెడ్పి బాలికల ఉన్నత పాఠశాల, ఎమర్సీ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు.



# పరిటాల శ్రీరామ్ పై కేసును కొట్టివేసిన న్యాయస్థానం

## శ్రీరామ్ తో పాటు మరో 9 మంది కార్యకర్తలకు ఊరట

**చెన్నేకొత్తపల్లి ,జనవరి 7 మనం న్యూస్:**

మండలంలోని ముష్టికోవెల గ్రామం నందు 2021 సంవత్సరంలో మృతి చెందిన టిడిపి కార్యకర్త బూడిద రాజశేఖర్ కుటుంబాన్ని పరామర్శించడానికి వెళ్లిన టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ తో పాటు మరో 9 మంది టిడిపి కార్యకర్తల పై 24,మార్చి,2021లో ముష్టికోవెల వాసి బత్తిని వెంకటరాముడు పెట్టిన కేసును మంగళవారం ధర్మవరం జూనియర్ సివిల్ కోర్టు ఈ కేసును కొట్టివేస్తూ మెజిస్ట్రేట్ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కేసును కొట్టివేయడంపై టిడిపి శ్రేణులు న్యాయం గెలిచిందంటూ, న్యాయస్థానం ఇచ్చిన తీర్పును గౌరవిస్తూ హర్షం వ్యక్తం చేశారు.

# రిజిస్ట్రార్ కార్యాలయమా..? లేకా వైసీపీ కార్యాలయమా?

**ధర్మవరం, ఫిబ్రవరి 07, మనంన్యూస్ :**

దశాబ్దాలుగా ఎంతో మంది నివాసం ఉంటున్న ఈ స్థలాన్ని కాజేయాలని చూస్తున్న నేపథ్యంలో వివాదం రాజుకుంది. ఇప్పటికే ఇక్కడ రెండు సర్వే నెంబర్లకు సంబంధించి రిజిస్ట్రేషన్లు, ఇతర కార్యకలాపాలు ఆపేయాలని కోర్టు ఆదేశాలున్నాయి. అయినప్పటికీ రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయని తెలుసుకున్న శ్రీరామ్ నేరుగా సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వెళ్లారు. ఇక్కడ ఇటీవల జరిగిన రిజిస్ట్రేషన్లు, కోర్టు ఆదేశాలను చూపించారు. అసలు వివాదాల్లో ఉన్న భూములకు, ప్రభుత్వ స్థలాలను ఎలా రిజిస్ట్రేషన్లు చేస్తున్నారని శ్రీరామ్ ప్రశ్నించారు. అయితే తమ వద్ద నిషేధిత జాబితా లేదని చెప్పడంతో శ్రీరామ్ ఒకింత ఆశ్చర్య పోయారు. మున్సిపాల్టీ ఏర్పడి ఇన్నేళ్లు అయినా.. కనీసం నిషేధిత జాబితా లేకపోవడం ఏంటని ప్రశ్నించారు. ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న రెండు సర్వే నెంబర్లలో రిజిస్ట్రేషన్లు చేయవద్దని శ్రీరామ్ కోరారు. మరోసారి ఇది జరిగితే కోర్టు ఉత్తర్వులు ఉల్లంఘన కింద ముందుకు వెళ్లాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ.. రిజిస్ట్రార్ కార్యాలయంలో జరుగుతున్న అంశాలు చూస్తే ఆశ్చర్యం వేస్తోందన్నారు. ఇంతగా కోర్టు ఆదేశాలను లెక్క చేయరు.. ప్రభుత్వ స్థలాలకు రిజిస్ట్రేషన్లు చేస్తున్నారన్నారు. దీని వెనుక ఎవరున్నారో స్పష్టంగా అర్థమవుతోందన్నారు. నిషేధిత జాబితాను తామే మున్సిపల్, రెవెన్యూ అధికారుల వద్ద నుంచి తీసుకొచ్చి.. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలోని నోటీసు బోర్డులో అతికిస్తామన్నారు. మరోవైపు కాలనీల్లో రోడ్లను కూడా కబ్జా చేసి రిజిస్ట్రేషన్లు చేసుకుంటన్నారని.. పరిస్థితి ఇలానే ఉంటే ఒక కాలనీ నుంచి మరో కాలనీకి వెళ్లాలంటే టోల్ చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో కొందరు బ్రోకర్లు చెప్పిందే రాజ్యంగా నడుస్తోందన్నారు. ఎవరి భూములు రిజిస్ట్రేషన్లు చేయించాలి.. ఎవరివి చేయించకూడదో వారే నిర్ణయిస్తున్నారన్నారు. అలా రిజిస్ట్రేషన్లు కాకుండా కొందరు యజమానులను ఒత్తికి గురయ్యేలా చేసి.. దానిని చాలా తక్కువ ధరకు వారే కొనుగోలు చేస్తున్నారన్నారు. ఇలాంటి విషయాల వెనుక అధికార పార్టీ నేతల హస్తమున్నట్టు స్పష్టంగా అర్థమవుతోందన్నారు. గతంలో రిజిస్ట్రేషన్లకు డబ్బులు అడిగితే నా దృష్టికి తీసుకుని రండి అంటూ ఎమ్మెల్యే బోర్డు పెట్టారని, అయితే ఇప్పుడు ఆ బోర్డు ఏమైందో చెప్పాలన్నారు. మేము ఆ బోర్డు మళ్లీ వేయిస్తామని, ముందు అక్రమ రిజిస్ట్రేషన్లు ఆపాలన్నారు. ఇక్కడ జరిగే ప్రతి రిజిస్ట్రేషన్ మీద కమీషన్లు కూడా వెళ్తున్నట్టు ఆరోపణలు ఉన్నాయన్నారు. మరోవైపు 1954కు ముందు భూములకు మాత్రమే ఎన్‌ఓసీలు వస్తాయని, కాని ఇక్కడ మాత్రం 1960 నుంచి ఎప్పటి భూములకైనా ఎన్‌ఓసీలు సృష్టించి రిజిస్ట్రేషన్లు చేయిస్తున్నారన్నారు. ఇలాంటి వాటి విషయంలో బాధితులు అప్రమత్తంగా ఉండాలని, రేపు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రభుత్వం ఈ భూములను స్వాధీనం చేసుకుంటుందన్నారు. దయచేసి ప్రజలందరూ ఇలాంటి వాటి విషయంలో అప్రమత్తంగా ఉండాలని శ్రీరామ్ సూచించారు. ధర్మవరంలో ఎమ్మెల్యే అతని అనుచరుల దౌర్జన్యాలకు బాధితులుగా మారుతున్న వారు ధైర్యంగా ముందుకు రావాలని.. ఈ పాలన ఏడాది కూడా ఉండదని.. పోరాడాల్సిన సమయం వచ్చిందని శ్రీరామ్ అన్నారు.

# నేడు ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో గృహ సారథుల శిక్షణా కార్యక్రమం

**అమడగూరు, మనం న్యూస్, ఫిబ్రవరి 07:**



మండలంలోని ఇల్లు లేని నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వం ఇండ్లను మంజూరు చేసిందని వాటి నిర్మాణాలు తెలుసు కోవడం కోసం స్వయంగా ఎమ్మెల్యే దుద్దు కుంట శ్రీధర్ రెడ్డి నేడు మండలానికి విచ్చేస్తున్నారని గృహసారథుల శిక్షణా కార్యక్రమం మండల కేంద్రంలోని శ్రీ చౌడేశ్వరి కళ్యాణ మండపంలో ఇండ్లను నిర్మిస్తున్న వారికి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ శిక్షణా కార్యక్ర మం నిర్వహిస్తున్నట్లు మండల కన్వీనర్ సూర్యనారాయణ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని శాఖ అధికారులు, నాయకులు కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గృహ సారథులు హాజరుకావాలని తెలిపారు.

# విద్యార్థులకు ఉపహారం

**ధర్మవరం, ఫిబ్రవరి 07 మనం న్యూస్ :**

పట్టణంలోని సంజయ్ నగర్ లో గల మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న 200 మంది విద్యార్థినీలకు మంగళవారం సాయంత్రం ఉపహారాన్ని వంకదారి నారాయణస్వామి జన్మదిన సందర్భంగా పంపిణీ చేయడం జరిగిందని పాఠశాల హెచ్ఎం ఉమాపతి తెలిపారు. అనంతరం హెచ్ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థినీలు దాతకు కృతజ్ఞతలు తెలుపుతూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు ఉమాపతి మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు ఉన్నందున, విద్యార్థులకు అదనపు తరగతులు తో వారిని చదివించడం జరుగుతుందని.

ఈ సమయంలో వారికి ఉపహారాన్ని, పరీక్షలు పూర్తి అయ్యేంతవరకు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఇందుకు సహకరిస్తున్న దాతలకు కూడా ప్రత్యేక కృతజ్ఞతలు తెలపడం జరుగుతోందన్నారు. ఇప్పటికే మా పాఠశాల చదువులో రాష్ట్రస్థాయిలో, జిల్లా స్థాయిలో, మంచి గుర్తింపు పొందడం మా ఉపాధ్యాయుల యొక్క కృషి తల్లిదండ్రుల యొక్క సహకారం వలన సాధ్యమైందని వారు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామకృష్ణ నాయక్ ,రవి శేఖర్, హరి శంకర్, ఎంఆర్పి.. మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# జామ చెట్లకు నిప్పు పెట్టిన దుండగులు

- **మంటల్లో డ్రిప్పు మొత్తం కాలి బూడిదైన వైనం**
- **మూడు లక్షల రూపాయల దాకా నష్టం...**

**ప్రభుత్వం ఆదుకోవాలంటున్న రైతు**

**రామగిరి, ఫిబ్రవరి 07 మనం న్యూస్ :**

రామగిరి మండలం కలిగివాండ్లపల్లి గ్రామంలో ఓ రైతు పొలంలో దుండగులు దుశ్చర్యకు పాల్పడ్డారు. యువరైతు శెట్టిపల్లి రవీంద్రరెడ్డి కి చెందిన సుమారు 1000 జామ చెట్లకు నిప్పు పెట్టారు. ఘటనా స్థలాన్ని పరిశీలిస్తే ఉద్దేశపూర్వకంగానే ఈ ఘాతుకానికి పాల్పడ్డారని తెలుస్తోంది. రవీంద్రారెడ్డి ఐదు ఎకరాల పొలంలో మూడేళ్ల కిందట 3000 జామ చెట్లను సాగు చేశాడు. డ్రిప్పు సౌకర్యం కల్పించాడు. జామ చెట్లు ఆశాజనకంగా ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో సోమవారం సాయంత్రం తోటలోనీ గడ్డికి నిప్పు పెట్టారు.



మంట తీవ్రతకు 1000 జామ చెట్లతోపాటు డ్రిప్పు మొత్తం కాలి బూడిదయింది. సమాచారం అందుకున్న రైతు, గ్రామస్తులు అక్కడికి చేరుకునే లోపు మొత్తం కాలిపోయింది. దాదాపు 3 లక్షల రూపాయల వరకు నష్టం వాటిల్లిందని రైతు వాపోయాడు. ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలని కోరుతున్నాడు.

### లేపాక్షి ఆలయాన్ని సందర్శించిన

# జీ20 విదేశీ ప్రతినిధులు





**లేపాక్షి మనం న్యూస్ ఫిబ్రవరి 07 :**

శ్రీ సత్యసాయి జిల్లా లేపాక్షిలో వెలసి ప్రపంచ ప్రసిద్ధిగాంచిన శ్రీ వీరభద్ర స్వామి ఆలయాన్ని జీ20 విదేశీ ప్రతినిధులు సందర్శించారు. మంగళవారం సాయంత్రం కర్ణాటక రాష్ట్రం పావగడ నుంచి లేపాక్షి ఆలయ సందర్శనకు జీ20 విదేశీ ప్రతినిధులు విచ్చేశారు. ముందుగా లేపాక్షి ఆలయం వద్దకు చేరుకున్న 29 మంది జీ20 విదేశీ ప్రతినిధులకి జిల్లా కలెక్టర్ పి.బసంత్ కుమార్, పెనుకొండ సబ్ కలెక్టర్ కార్తీక్, ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా ఉన్నతాధికారులు, తదితరులు ఘన స్వాగతం పలికారు. అనంతరం పూలమాలతో వారికి సత్కరించగా, పూర్ణకుంభంతో జీ20 విదేశీ ప్రతినిధులకి ఆహ్వానం పలికారు.ఆ తరువాత లేపాక్షి ఆలయంలోకి వెళ్లిన జీ20 విదేశీ ప్రతినిధులుకి అమరావతి సర్కిల్ ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా ఆర్కియాలజిస్టులు సూర్య ప్రకాష్, కమలహాసన్ లు లేపాక్షి ఆలయ ప్రాశస్త్యం, చరిత్ర, దేవాలయ నిర్మాణం, కట్టడాలు, సభా మండపం, విజయనగర సామ్రాజ్యంలో ఆలయానికి ఉన్న ప్రాధాన్యత, కుడ్య వర్ణ చిత్రాలు, శిల్ప సంపద, వాస్తు నిర్మాణశైలి, వ్యాపార, వాణిజ్య, ఆధ్యాత్మిక కళలకు ఉన్న కీర్తి, ఏకశిలా గణేషుడు, నాగలింగం విశిష్టత, నాట్య మండపం, సీతమ్మ పాదం, భోజన శాల, వేలాడే స్తంభం, 680 స్తంభాలు, తదితర వివరాలను జీ20 విదేశీ ప్రతినిధులకి తెలియజేశారు.ఈ సందర్భంగా లేపాక్షి ఆలయాన్ని సందర్శించిన జీ20 విదేశీ ప్రతినిధులు ఆలయం అద్భుతం అని పేర్కొన్నారు. ముఖ్యంగా వేలాడే స్తంభాన్ని చూసి వారు ఆశ్చర్యపోయారు. ఏకశిలా గణేషుడు, నాగలింగం విశిష్టత, శిల్పకళా సంపద, చరిత్ర గురించి తెలుసుకొని ఆశ్చర్యచకితులయ్యారు. రాత్రి పైన రాసిన తెలుగు అక్షరాలను తిలకించి సంతోషం వ్యక్తం చేశారు. రామాయణ కాలం నాటి చరిత్ర తెలుసుకోగా, జటాయువు పక్షి విగ్రహం చూసి పరవశులయ్యారు. ఏకశిలా గణేషుడు, నాగలింగం, వేలాడే స్తంభం, తదితర స్థలాలలో జీ20 విదేశీ ప్రతినిధులు సెల్ఫీలు దిగారు. లేపాక్షి ఆలయం సందర్శన సందర్భంగా తిలకించిన దృశ్యాలను వారివారి సెల్ ఫోన్ లలో బంధించారు. లేపాక్షి ఆలయాన్ని సందర్శించడం పట్ల వారంతా సంతోషం వ్యక్తం చేశారు.

- **వేలాడే స్తంభం (హ్యాంగింగ్ పిల్లర్) ని చూసి ఆశ్చర్యపోయిన జీ20 డెలిగేట్స్**
- **లేపాక్షి ఆలయం అద్భుతమన్న జీ20 విదేశీ ప్రతినిధులు**

అనంతరం లేపాక్షి ఆలయం నుంచి బయలుదేరి వెళ్లి అతి పెద్ద ఏక శిలా నంది విగ్రహాన్ని జీ20 విదేశీ ప్రతినిధులు తిలకించారు. జీ20 విదేశీ ప్రతినిధులకి జిల్లా కలెక్టర్, పెనుకొండ సబ్ కలెక్టర్, అమరావతి సర్కిల్ ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా ఉన్నతాధికారులు, తదితరులు వీడ్కోలు పలికారు. జీ20 ప్రతినిధులు లేపాక్షి పర్యటన సందర్భంగా జిల్లా ఎస్పీ రాహుల్ దేవ్ సింగ్ ఆధ్వర్యంలో పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో అమరావతి సర్కిల్ ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా సూపరింటెండెంట్ డా. గోపీనాథ్ జన, డివైఎస్ఏఈ కె. వీరాంజనేయులు, ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా అసిస్టెంట్ సూపరింటెండెంట్ లు డివి.బోయి, పి. శ్రీనివాసరావు, ఏ. భాను ప్రకాష్ వర్మ, అనంతపురం సర్కిల్ ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా కన్జర్వేషన్ అసిస్టెంట్ పి. బాలకృష్ణారెడ్డి, ఏఎస్పీ రామకృష్ణ ప్రసాద్, డిఎస్పీలు భవ్యకిషోర్, టిడి. యశ్వంత్, తదితరులు పాల్గొన్నారు

## కియా పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన డిఐజి

**పెనుకొండ రూరల్ ఫిబ్రవరి 7 మనం న్యూస్ :**



మండల పరిధిలోని అమ్మవారి పల్లి కియా ఇండస్ట్రీస్ పోలీస్ స్టేషన్ను అనంతపురం రేంజ్ డీఐజీ ఎం రవి ప్రకాష్ ఆకస్మిక తనిఖీ చేశారు కియా ఇండస్ట్రీస్ పోలీస్ స్టేషన్ నిర్వహణ సిబ్బంది పనితీరుపై ఎస్సై వెంకటరమణ తో అడిగి తెలుసుకున్నారు

అనంతరం డి ఐ జి రవి ప్రకాష్ మాట్లాడుతూ ముఖ్యమైన కేసులు దర్యాప్తు స్టేషన్లో నిర్వహిస్తున్న కేసు డైరీ విలేజ్ రోస్టరు మరియు వివిధ క్రైమ్ ల గురించి క్షుణంగా తనిఖీ చేశారు లాకాప్ గదిలో సీజ్ చేసిన వస్తు సామాగ్రి నింపడం ఉండడం పై ఎస్ఐ వెంకటరమణ పై ఆగ్రహ వ్యక్తం చేశారు వెంటనే ఆ గది నుండి సామాగ్రి మార్చాలని సూచించారు అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో 13 గ్రామాలపై అడిగి తెలుసుకున్నారు చిన్నదైనప్పటికీ విశాలంగా పారిశ్రామిక ప్రాంతంగా విస్తరించి ఉంది కియా మరియు అనుబంధ సంస్థలలో ఉద్యోగ కార్మికులు పదివేల మంది పైగా ఉద్యోగాలు చేస్తున్నారు ఎందుకు తగ్గట్టుగా భద్రత చర్యలు తీసుకోవాలి దీంతో వాహనాలు వాహనాలు మరియు అధిక రోడ్డు ప్రమాదాలు సంఖ్య ఎక్కువగా ఉంది ప్రమాదాల నివారణ పై ప్రత్యేక చర్యలు తీసుకోవాలి కియా ఫర్ అనుబంధ సంస్థలు యజమాన్యాలతో సమన్వయం చేసుకొని వేలాదిగా వస్తున్న వాహనాలు మరియు డ్రైవర్లకు అవగాహన కల్పించాలి పోలీస్ స్టేషన్ పరిధిలో గతంలో ఫ్యాక్షన్ బాంబులు దాడులు జరిగిన సంఘటనలు ఉన్నాయి ప్రస్తుతం ప్రశాంతంగా ఉన్నప్పటికీ నిఘా ఉంచాలని కియా పరిశ్రమల ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ నిరుద్యోగ యువతను నమ్మించి మోసం చేస్తున్న సంఘటనలు జరుగుతున్నాయి అలా జరగకుండా నిరుద్యోగుల్లో చైతన్యం వచ్చేలా అవగాహన కల్పించాలి మహిళా పోలీసుల సహకారంతో సైబర్ నేరాల నియంత్రణ మోసాల పై అవగాహన కల్పించాలి.

# మధ్యాహ్నానికే మూతపడ్డ అంగన్వాడి కేంద్రాలు



బొమ్మనహళ్ మండల పరిధిలోని కల్లుదేవన హల్లి గ్రామంలో



- **కణేకల్ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ లో ఇష్టానుసారం విధులు...!**
- **ప్రాజెక్టు పరిధిలో కొన్ని చోట్ల కేంద్రాల్లో ఆయల పర్యవేక్షణ**
- **అధికారుల పర్యవేక్షణే లోపం**

**కణేకల్లు మనం న్యూస్ :**

కార్మికుల సంక్షేమానికై అనుక్షణం పోరాడే సిఐటియు సంఘాన్ని అడ్డు పెట్టుకొని కణేకల్లు ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని కనేకల్, బొమ్మనహల్ మండలాల పరిధిలోని పలు అంగన్వాడీ టీచర్లు ప్రభుత్వ నిబంధనలు గాలిలోకి వదిలేసి ఉదయం 9 గంటల నుంచి 4 గంటల వరకు విధులు నిర్వహించాల్సిన కొంతమంది అంగన్వాడి టీచర్లు మంగళవారం బొమ్మనహల్ మండల కేంద్రంలో కొంతమంది కార్యకర్తలు విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. బొమ్మనహళ్ మండల కేంద్రంలో సమావేసానికి ఇష్టానుసారం విధులు నిర్వహిస్తు ప్రాజెక్టు పరిధిలోని పలు అంగన్వాడీ టీచర్లు హాజరుకావడమే ఇందుకు నిదర్శనం.జిల్లా లో ఆ సంఘం లో పని చేసే నాయకులు అనేక మందికి ఆదర్శమయ్యారు. అయితే

**• కార్మికుల సంక్షేమానికి అనుక్షణం పోరాడే సిఐటియు సంఘం అడ్డు పెట్టుకుని**

కనేకల్ ప్రాజెక్టు పరిధిలో సంఘం లీడర్లు మాత్రం భిన్న వైఖరి అవలంభిస్తున్న తీరు పలు విమర్శలకు తావిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల అభివృద్ధి కొరకు కృషి చేస్తుంటే ఇక్కడ మాత్రం ఆ కృషి నీరుగారుతోందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.మంగళవారం మండల కేంద్రం తో పాటు మండల పరిధిలోని పలు చోట్ల చాలా వరకు అంగన్వాడీ కేంద్రాలు మధ్యాహ్నం 2 గంటల నుండి 3 గంటల మధ్యలోనే మూతపడ్డాయి. కొన్నిచోట్ల ఆయలు నిర్వహణ చూసుకోవాల్సి వచ్చింది. ఇందుకు అధికారుల పర్యవేక్షణ లోపం ఇందుకు కారణం అని ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. జక్కలవడికి గ్రామం లో 1 వ అంగన్వాడి కేంద్రం లో మధ్యాహ్నం 2 గంటలకే సెంటర్ నుంచి కార్యకర్త పార్వతి వెళ్లిపోయారని అక్కడి హెల్పర్ చెప్పారు.బొమ్మనహాళ్ మండల కేంద్రం లో కొంతమంది కార్యకర్తలతో కలిసి విలేకరుల సమావేశానికి హాజరు కావడం గమనర్హం. రెండు మండలాలలో పలుచోట్ల అంగన్వాడీ కేంద్రాల్లో చాలా మంది అంగన్వాడీ కార్యకర్తలు అధికారుల అనుమతులు తీసుకోకుండా విధులకు ఇష్టానుసారంగా హాజరవుతున్నట్లు తెలుస్తోంది.. ఇష్టానుసారంగా కేంద్రాల నిర్వహణ సాగించడం పట్ల కొంతమంది కార్యకర్తల పై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి దీన స్థితిలో ఉన్న అంగన్వాడిల కేంద్రాల పని తీరు పై ఉన్నత అధికారులు దృష్టి సారించి సక్రమంగా కేంద్రాల నిర్వహణ కొనసాగేలా చర్యలు తీసుకోవాలని పలువురు ప్రజలు కోరుతున్నారు. వీటిపై సీడీపీఓ.ఎల్లమ్మ వివరణ కోసం ఫోన్ చేయగా ఆమె అందుబాటులోకి రాలేకపోయారు.జిల్లా పీడీ .శ్రీదేవి కి ఇదే విషయం పై వివరణ కోరగా ఆమె స్పందిస్తూ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల దాకా అంగన్వాడీ కేంద్రాలు పని చేయాలని, మూతపడ్డ అంగన్వాడి కేంద్రాల పై విచారణ చేసి తగు చర్యలు తీసుకుంటామని, ఇందులో ఎవరిని ఉపేక్షించేది లేదని వివరణ తెలియజేశారు.

# ఈ క్రాప్ బుకింగ్ పంటను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**గోరంట్ల, ఫిబ్రవరి 07, మనంన్యూస్ :**

గోరంట్ల మండలంలో జక్కసముద్రం, పులేరు, బూదిలి రైతు భరోసా కేంద్రాలలో జక్కసముద్రం గ్రామ రెవెన్యూ పొలం 85 సర్వే నంబర్‌లో గల నరేందర్ రెడ్డి భార్య ఇందిరమ్మ పొలం 84 సెంట్లు, సూర్యనారాయణ రెడ్డి కుమారుడు చంద్రశేఖర్ రెడ్డి 49-1 సర్వే నంబర్‌తో రెండు ఎకరాల 40 సెంట్లు, ఓలక్క గారి చిన్నప్ప కుమారుడు ఆ దెప్ప 1046 నంబర్లు రెండు ఎకరాల 96 సెంట్లు విస్తీర్ణంలోకె -6 రకం వేరుశనగ పంటను జిల్లా కలెక్టర్ బసంత్ కుమార్ సూపర్వైజర్ చెక్ రికార్డును పరిశీలించారు. జక్కసముద్రం, పూలేరు, బూదిలి గ్రామాలలో కూడా వేరుశనగ పంటను, రబీ ఈ క్రాప్ బుకింగ్ రికార్డ్స్, సూపర్ చెక్ రికార్డును పరిశీలించి సంబంధిత రైతులతో మాట్లాడి, రబీ ఈ క్రాప్ బుకింగ్ ప్రక్రియ త్వరగా పూర్తిచేయాలని సంబంధిత ఆర్బికే సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు రెగ్యులర్ శ్రీ ఆల్తాఫ్ అలీ ఖాన్, మండల రెవెన్యూ అధికారి



రంగనాయకులు, మండల వ్యవసాయ అధికారి ఎస్. మహబూబ్ బాషా, మార్కెట్ యార్డ్ చైర్మన్ బూదిలి వేణుగోపాల్ రెడ్డి, స్థానిక సర్పంచులు, ఆర్‌బికె సిబ్బంది, సచివాలయాల సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బాల్యవివాహాలపై తల్లిదండ్రులకు అవగాహన



**శెట్టూరు, ఫిబ్రవరి 07, మనంన్యూస్ :**

మండల పరిధిలోని బచ్చేహళ్లి గ్రామంలో డాక్టర్ వేణు కార్తికేయ ఆధ్వర్యంలో మంగళవారం బాల్య వివాహాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అదే గ్రామంలో బాల్యవివాహాలు జరుగుతున్నాయని సమాచారం తెలుసుకున్న అధికారులు వారి యొద్దకు వెళ్లి బాల్యంలోనే వివాహాలు చేస్తే అమ్మాయికి కలిగే ఆరోగ్య నష్టాలను గూర్చి తెలియజేశారు. చిన్నవయసులో పెళ్లిళ్లు చేస్తే ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకొని వారికి సరైన భద్రత కల్పించాలని, ప్రభుత్వం బాల్య వివాహాలు అరికట్టడానికి ఎన్నో చట్టాలను కూడా తెచ్చిందని వాటి గురించి వివరించి చెప్పడం జరిగిందన్నారు బాల్య వివాహాలను అరికట్టడం జరిగిందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సుపరువైజర్ రాదమ్మ, హెడ్ కానిస్టేబుల్ నాగరాజు, ఎంఈఓ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమానికి ప్రథమ ప్రాధాన్యం

**- ఎంపీపీ చిట్రెడ్డి జయలక్ష్మిసత్యనారాయణ రెడ్డి**



**రాప్తాడు, ఫిబ్రవరి 07, మనంన్యూస్ :**

మండల అభివృద్ధి, సంక్షేమానికి ప్రథమ ప్రాధాన్యమిస్తూనే ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఎంపీపీ చిట్రెడ్డి జయలక్ష్మిసత్యనారాయణ రెడ్డి అన్నారు. మంగళవారం ఎంపీడీఓ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ అధ్యక్షతన నిర్వహించగా జెడ్పీటీసీ పసుపుల హేమావతి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. వేసవికాలంలో తాగునీటి సమస్య తీర్చడానికి ఇప్పటి నుంచే ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. జల జీవన్ మిషన్ పథకం కింద మండలంలో ఇప్పటివరకు ఐదు గ్రామాల్లో పూర్తయ్యాయని మిగతావి త్వరితగతిన పూర్తి చేసి గ్రామాల్లోని ప్రతి ఇంటికి శుద్ధ జలం అందజేస్తామన్నారు. ఇందుకోసం రూ.2.14 కోట్ల నిధులకు టెండర్లు ఖరారయ్యాయన్నారు. ఉగాది నాటికి నవరత్నాలు పేదలందరికీ ఇల్లు పథకంలో భాగంగా గృహ నిర్మాణాలు పూర్తయ్యేచర్యలు చేపడతామన్నారు. అదే విధంగా మండలంలో ప్రభుత్వ భూములు ఎక్కడా అన్యాక్రాంతం కాకుండా పటిష్టమైన చర్యలు చేపడతామన్నారు. ఇంటి స్థలం ఉండి కొత్తగా ఇల్లు నిర్మించుకునే వారికి సచివాలయంలో దరఖాస్తు చేసుకుంటే వారం రోజుల్లో పొసేషన్ సర్టిఫికెట్లు నిబంధనలకు అనుగుణంగా మంజూరు చేయమన్నారు. గ్రామాల్లో అడిగిన ప్రతికూలీకి ఉపాధి హామీ పథకం కింద పనులు కల్పిస్తామన్నారు. వేసవిలో విద్యుత్ సరఫరా లో సమస్యలు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు చేపడతామన్నారు. రైతులు పండ్లతోటలు సాగు చేసేందుకు ప్రభుత్వం చేయూతను అందిస్తుందన్నారు. చెరువుల కింద గతంలో ఉన్న కాలువలు ఆక్రమణలకు గురి కాకుండా చూస్తామన్నారు. విద్య వైద్య వ్యవసాయానికి పెద్దపీట వేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సాల్మన్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రత్నాబాయి, వైస్ ఎంపీపీలు వరలక్ష్మి, రామాంజి, అగ్రిబోర్డు ఛైర్మన్ కేశవరెడ్డి, మండలాధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# చేంజ్ ఫర్ సొసైటీ టీం ఆధ్వర్యంలో వైద్య శిబిరం

**బ్రహ్మసముద్రం, ఫిబ్రవరి 07, మనంన్యూస్ :**

మండల పరిధిలోని వెపులపర్థి గ్రామం నందు చేంజ్ ఫర్ సొసైటీ టీం ఆధ్వర్యంలో 12వ తేదీ ఆదివారం ఉదయం 09 గంటల నుండి మధ్యాహ్నం 03 గంటల వరకు ప్రాథమిక పఠశాల వేపులపర్తి గ్రామం నందు శాంతిరామ్ కంటి వైద్యశాల వారి సౌజన్యంతో చనమల్లప్ప (మీ సేవ) గోని ప్రభాకర్ రెడ్డి వారి సహకారంతో ఉచిత గుండె, కంటి వైద్య చికిశ్చలు నిర్వహించబడును, ఈ కార్యక్రమంలో మోకాలు, భుజము, మొడిమ సమస్యలకు సైతం చికిస్చలు నిర్వహించడును. ఉచితంగా చేయు గుండె చికిత్సల, ఫాస్టింగ్ బ్లడ్ షుగర్, ఈసిజీ, 2డి ఏకో, లిపిడ్ ప్రొఫైల్ (టిజిఎల్, హెచ్‌డిఎల్, ఎల్‌డిఎల్, విడిఎల్) నిర్వహించబడునని సదరు సమస్యలతో బాధపడుతున్న రోగులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంకు వచ్చు వారు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఆరోగ్యశ్రీ కార్డు, పాస్ పోర్ట్ సైజ్ కలర్ ఫోటోలు రెండు సేల్ ఫోన్ వెంట తీసుకొని రావలసిందిగా కోరుతున్న

## సైకిల్ రావాలంటే.. సైకో పోవాలి..

# జగన్ పోవాలంటే.. చంద్రబాబు రావాలి

**- రోడ్లు వేయలేని ప్రభుత్వం మూడు రాజధానులు నిర్మిస్తామనడం హాస్యాస్పదం**

**- నియోజకవర్గ అభివృద్ధికి పరిశ్రమలు తెచ్చిన ఘనత చంద్రబాబుది**

**- సొంత పార్టీ వారిపై కేసులు బనాయించిన ఘనత స్థానిక ఎమ్మెల్యేది**

**- మాజీ ఎమ్మెల్యే బీకే పార్థసారథి**

**గోరంట్ల, ఫిబ్రవరి 07, మనంన్యూస్ :**

గోరంట్ల మండలం మల్లాపల్లి గ్రామ పంచాయతీలో కలగేరి తండా, భూగానపల్లి, ఎం.కొత్తపల్లి, మల్లాపల్లి, కలిగేరి గ్రామాల్లో గ్రామాల్లో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం శ్రీ సత్య సాయి జిల్లా ప్రజలకు వివరించారు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బీకే పార్థసారథి హాజరై పంచాయతీ టీడీపీ నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి నరసింహప్ప, నియోజకవర్గ కార్యదర్శి ఫిరోజ్ ఖాన్, ఆధ్వర్యంలో మండల టిడిపి నాయకులు మండల కార్యదర్శి అస్వర్థ రెడ్డి, కలగేరి గంగిరెడ్డి, అంగడి గంగిరెడ్డి, వెంకట రెడ్డి, గిరిధర్ గౌడ్, బెల్లాల చెరువు చంద్ర, నరేష్ కుమార్ యాదవ్, తదితర టిడిపి నాయకులతో కలిసి ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి అను కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీకే పార్థసారథికి పూలమాలతో ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం స్థానిక తెలుగుదేశం నాయకులతో కలిసి గ్రామాల్లో ప్రతి ఇంటికి తిరుగుతూ.. జగన్ ప్రభుత్వం మూడేళ్ల పాలనలో జరిగిన అరాచక పాలన గురించి ప్రజలకు వివరించారు. జగన్ పాలన ఎలా ఉందని అడగ్గా ప్రజలు తమ బాధలను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పార్థసారథి మాట్లాడుతూ.. టీడీపీ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజలకు సంక్షేమ పాలన అందిస్తా.. ఎన్నడూ కనీవినీ ఎరుగని రీతిలో పథకాలు అమలు చేస్తామని మాయ మాటలతో ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిన జగన్ ప్రజలను మూడేళ్లుగా మోసం చేస్తూ ధరల భారాలు మోపుతున్నారని ధ్వజమెత్తారు. ఎస్సీ, బీసీల నిధులను దారి మళ్లించి ఆయా వర్గాల ప్రజలను మోసం చేశారని, వైసిపి ప్రభుత్వం ఏర్పాటు చేసిన కార్పొరేషన్లను ఇప్పటి వరకూ ఒక్క రూపాయి కూడా నిధులు కేటాయించలేదని, జగన్ రెడ్డి తుగ్లక్



నిర్ణయాల వల్ల రాష్ట్ర ప్రజలంతా మూడేళ్లుగా అల్లాడిపోతున్నారని, నాడు అధికారంలోకి రావడం కోసం కల్లబొల్లి మాటలు చెప్పి ప్రజలను మోసం చేశారని, ఒక్క ఛాన్స్ పేరుతో ముఖ్యమంత్రి అయి నిత్యవసర సరుకుల ధరలు అధిక ధరలతో రాష్ట్ర ప్రజల నడ్డి విరుస్తున్నారని, వ్యాపారులు, సామాన్యులు, ఆటో డ్రైవర్లు ఇలా ప్రతి ఒక్కరినీ వదలకుండా వారిపై ఏదో రూపంలో పన్ను వేసి ఖజానా నింపుకుంటున్న ప్రభుత్వం చరిత్రలో ఏదైనా ఉంది అంటే అది కేవలం జగన్ ప్రభుత్వమేనని, స్థానిక ఎమ్మెల్యే నియోజకవర్గంలోని తమ పార్టీకి సంబంధించిన నాయకులపై అక్రమ కేసులు పెట్టించాడని, ఒక్కొక్క మండలానికి ఒక్కొక్కరిని ఇన్చార్జిలుగా నియమించుకొని లేఅవుట్లలో అక్రమంగా ధనార్జన చేసుకుంటున్నారని, మా హయాంలో ఎప్పుడూ అక్రమంగా ఎవరిపై ఏ విధమైన అక్రమ కేసులు కానీ, ఎవరికి ఇబ్బందులు పెట్టిన పరిస్థితులు లేవని నియోజకవర్గ అభివృద్ధికి ఎన్నో పరిశ్రమలు తెచ్చిన ఘనత చంద్రబాబుదిని, అక్రమ కేసులు బనయించిన ఘనత స్థానిక ఎమ్మెల్యే దని, ఇప్పుడున్న పరిశ్రమలకు అనుబంధంగా ఎన్నో పరిశ్రమలు వస్తున్న తరుణంలో వారిని భయభ్రాంతులకు చేసి పరిశ్రమలు వెనక్కి వెళ్ళే విధంగా మన స్థానిక ఎమ్మెల్యే, సీఎం జగన్ మోహన్ రెడ్డి చేశారని, అందుకే సైకో ప్రభుత్వం పోవాలని చంద్రబాబు పాలన రావాలని, ఏది ఏమైనా జగన్ నిరంకుశ పాలన పట్ల విసిగి వేశారారని రాష్ట్ర ప్రజలు మళ్లీ చంద్రబాబు నాయకత్వాన్ని కోరుకుంటున్నారని, 2024లో ఖచ్చితంగా తెలుగుదేశం పార్టీ మళ్లీ అధికారంలోకి వచ్చి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం ఖాయమని, పెంచిన అన్ని ధరలను వెంటనే తగ్గించాలని, అర్థం పర్థం లేకుండా వేస్తున్న పన్నులను వెంటనే రద్దు చేయాలని బీకే పార్థసారథి డిమాండ్ చేశారు. అందుకే సైకిల్ రావాలంటే.. సైకో పాలను పోవాలని, జగన్ పోవాలంటే.. చంద్రబాబు రావాలని నినదించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కన్వీనర్ శ్రీధర్, భాస్కర్, మాజీ సర్పంచ్ అమ్మీ బాయి, పంచాయతీ కార్యదర్శి నరేష్, రామాంజనేయరెడ్డి, జయప్ప, చంద్రప్ప, నరసింహప్ప, నంజుండప్ప, వెంకట రామప్ప, గురుమూర్తి, మండల టిడిపి నాయకులు భాస్కర్ రెడ్డి, కన్నా రెడ్డి, వేణు రాయల్, నరేష్ రాయల్, కురువ మల్లి, వాల్మీకి సోము, బొబ్బిలి రాము, భరత్, ఉమాశంకర్, ఉమర్, సుబ్బారాయుడు డా.గిరి నరసరాం, ప్రభాకర్, గాది మల్లికార్జున, ఆంజినేయులు, ఉమాశంకర్, ఎస్‌వి.నారాయణ, మనోహర్, రాజారెడ్డి, ఈశ్వరయ్య తదితరు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# మా నమ్మకం నువ్వే జగన్.. నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లండి

**- కన్వీనర్లు గృహసారథులకు శిక్షణ**

**- పరిశీలకుడు అశోక్ కుమార్**



**మడకశిర, ఫిబ్రవరి 07, మనంన్యూస్ :** మా నమ్మకం నువ్వే జగన్ అన్న నినాదంను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ మరింత బలోపేతనికి సచివాలయాల కన్వీనర్లు, గృహసారథులు తమవంతు బాధ్యతగా పాటుపడాల్సిందిగా మడకశిర నియోజక వర్గం వైసిపి పరిశీలకుడు పోకుల అశోక్ కుమార్ తెలిపారు. మడకశిర పట్టణంలోని మార్కెట్ యార్డ్ ఆవరణంలో మంగళవారం నియోజక వర్గంలోని జెసిఎస్ ఇన్‌చార్జీలు, సచివాలయాల కన్వీనర్లు, గృహసారథులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅథితులుగా పరిశీలకుడుతోపాటు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి, మాజీ మంత్రి ఎచ్‌బి నరసేగౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతిఒక్కరికి అందేలా పార్టీ శ్రేణులు కృషి చేయాలన్నారు. వచ్చేఎన్నికల్లో మరొక్కసారి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని సిఎం చేసుకునే దిశగా పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు, సోషల్ మీడియా కన్వీనర్లు, కో కన్వీనర్లు కార్యకర్తలు, అభిమానులు సైనికుల శ్రమించాల్సిన అవసరం, ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. మరొక్కసారి జగన్మోహన్ రెడ్డి సిఎంగా ప్రతిఒక్కరు ఆశీర్వదిస్తేనే పేదల సంక్షేమ పథకాలు కొనసాగేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఏదిఏమైనను ఎన్నికలు ఎప్పుడు వచ్చిన సరే వైసిపి కుటుంబ సభ్యులు అన్నివిధాలుగా సన్నద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. కొత్తగా ఎన్నికైన కన్వీనర్లు, గృహసారథులు, సోషల్ మీడియా కన్వీనర్లు, కో కన్వీనర్లు పరిశీలకుడికి శాలువా కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు, జడ్పీటీసీలు, సర్పంచులు వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు, వైసిపి శ్రేణులు పాల్గొన్నారు.

# బీజేపీ పాలనలో అభివృద్ధి శూన్యం : కాంగ్రెస్ నాయకుడు ఉగ్రప్ప విమర్శ



**బళ్లారి, ఫిబ్రవరి 07, మనం ప్రతినిధి :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలలో అధికారంలో ఉన్న బిజెపి దేశ ప్రజలకు చేసిన అభివృద్ధి శూన్యమని, మాజీ ఎంపీ కాంగ్రెస్ నాయకుడు ఉగ్రప్ప పేర్కొన్నారు. మంగళవారం పత్రిక భవన్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత ఎన్నికల్లో ఆచరణకు నోచుకోని ఎన్నో వాగ్దానాలను చేసి కేంద్రంలో రాష్ట్రంలో అధికారం చేపట్టిన బిజెపి ప్రజలకు చేసింది శూన్యమే అన్నారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, దేశ పురోగతికి శ్రమిస్తామని, పారిశ్రామిక విస్తరణకు పలు అభివృద్ధి పథకాలను ప్రవేశపెడతామని వాగ్దానాలు చేసి దేశ ప్రధానిగా గద్దెనెక్కిన మోడీ జాతీయ ఆదాయాన్ని గణనీయంగా గండి కొట్టారన్నారు. కార్పొరేట్ సంస్థలకు తివాచీలు పరిచి ప్రభుత్వ రంగ సంస్థలను కొల్లగట్టారన్నారు. దేశం ఆర్థిక దివాలా తీసిన ఎన్నికల ప్రచారంలో దక్షిణ భారత పర్యటనలు చేపట్టడం ఎంతవరకు సమంజసం అన్నారు. రాబోయే విధాన సభ ఎన్నికల్లో ఇలాంటి అబద్ధపు వాగ్దానాలు చేసే నాయకులు నమ్మవద్దని ఓటర్లకు శత్రువు పలికారు. గత కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా ఉన్న సిద్ధరామయ్య పలు అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. రాష్ట్ర మంత్రి బి. శ్రీరాములు నియోజకవర్గ ఎంపిక వేటలో ఉన్నట్టు, ఎక్కడ పోటీ చేసినఓడిపోతాను అన్న భయంఅతన్ని వేధిస్తోందన్నారు. ఈ సందర్భంగా విలేకరుల మహమ్మద్ గౌస్, లోకేష్, విజయ్ కుమార్, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ అసమ్మతి నాయకులతో సమావేశమైన పరిశీలకుడు

**మడకశిర, ఫిబ్రవరి 07, మనంన్యూస్ :** మడకశిర నియోజకవర్గంలోని వైసిపి అసమ్మతి వర్గం నాయకులతో మంగళవారం నియోజకవర్గం పరిశీలకుడు పోకుల అశోక్‌కుమార్ ప్రత్యేకంగా సమావేశామయ్యారు. రాష్ట్ర కార్యదర్శి, అడ్వకెట్ వైసి గోవర్ధన్ రెడ్డి నివాసంలో పరిశీలకుడు అసమ్మతి నాయకులతో పార్టీ బలోపేతనికి తీసుకోవాల్సిన అంశాలపై సుదీర్గంగా చర్చించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. పార్టీ స్థాపించినప్పటినుంచి జగనన్నను సిఎం చేసే వరకు పార్టీ కోసం సైనికుల్లా శ్రమించినప్పటికి ప్రయోజనం లేకపోయిందని వారు సాధక బాధకాలను పరిశీలకుడి ముందు తమదైన శైలిలో వినిపించారు. అసమ్మతి నాయకుల విన్నపాలను ఆలకించిన పరిశీలకుడు ఇదే విషయాన్ని పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి వివరించి అసమ్మతికి తావులేకుండా, పార్టీ మరింత బలోపేతనికి తనవంతు బాధ్యతగా కృషిచేస్తానని అసమ్మతి నాయకులకు భరోసానిచ్చాడు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వైటి ప్రభాకర్ రెడ్డి, మాజీ మంత్రి నరసేగౌడ్, రాష్ట్ర కుంచిటి వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ నళిని, రాష్ట్ర కార్యదర్శులు వైసి గోవర్ధన్ రెడ్డి, రంగేగౌడ, రావిశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఎస్పీ పక్కిరప్పను కలసిన చైర్మన్ తనయుడు



**మడకశిర, ఫిబ్రవరి 07, మనంన్యూస్ :** అనంతపురం జిల్లా ఎస్పీ డాక్టర్ పక్కీరప్పను మంగళవారం పట్టణంలోని విశ్రాంతి బంగ్లాలో నగరపంచాయతీ చైర్మన్ లక్ష్మీనరసమ్మ తనయుడు, నియోజక వర్గం వైసిపి సోషల్ మీడియా కన్వీనర్ ఎస్.జయరాజు మర్యాదపూర్వకంగా కలిశాడు. కర్నాటకలోని పావగడ సోలార్ ఫార్క్ సందర్శన నిమిత్తం జి-20 దేశాల ప్రతినిధుల బృందం వస్తున్న సందర్బంగా శ్రీ సత్యసాయి జిల్లా కొడికొండ నుంచి చిలమత్తూరు, మడకశిర, మీదుగా పావగడ సోలార్ పార్కు సందర్శనలో భాగంగా జి-20 దేశాల ప్రతినిధుల బృందంనకు పోలీసు బందోబస్తులో భాగంగా ఎస్పీ మడకశిర ఆర్ అండ్ బి బంగ్లా చేరుకున్న సమాచారం అందుకున్న చైర్మన్ తనయుడు జయరాజ్ ఎస్పీని కలసి ధన్యవాదాలు తెలిపాడు. ఈ కార్యక్రమంలో సాయినగర్ సచివాలయం కన్వీనర్లు గోపి, అంజలి, పట్టణం సోషల్ మీడియా కన్వీనర్ జివిఎస్ నగేష్, కో కన్వీనర్లు నవీన్ చిరు చెక్ పోస్టు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో వైద్య పరీక్షలు



**విడపనకల్లు, ఫిబ్రవరి 07, మనంన్యూస్ :** విడపనకల్లు మండల పరిధిలోని వెల్ప మడుగు గ్రామంలో వైద్యుడు హరినాథ్ రెడ్డి ఆద్వర్యంలో వైద్యురాలు చైతన్య లక్ష్మి ఫ్యామిలి డాక్టర్ కార్యక్రమంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సంధర్బంగా 85 మందికి ఓపి చూసి ఉచితంగా మందులను అందజేశారు. 10మంది గర్బవతులకు రక్త హీనత పరిక్షలు చేసి వారికి ఐరన్ టాబ్లెట్లు, మంచి పోషక ఆహరం తీసుకోవాలని అవగాహన కల్పించారు. గర్బవతులు ఆసుపత్రిలోనే ప్రసవం జరిగేలా చేసుకోవాలన్నారు. గ్రామ ప్రజలకు పరిసరాల పరిశుభ్రత, ఆరోగ్య జాగ్రత్తలు గూర్చి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ నాగశంకర్ హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాసులు, అనుసూయ, 104 సిబ్బంది విజయ్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# కిల్ కారి మొబైల్ అకాడమీ కాల్ గూర్చి ఆశాలకు అవగాహన



**బ్రహ్మసముద్రం, ఫిబ్రవరి 07, మనంన్యూస్ :** మండల కేంద్రంలో నీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు వైద్యాధికారి డాక్టర్ రాజేశ్ కుమార్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని అషాకార్యకర్తలకు కిల్ కారి మొబైల్ అకాడమీ కాల్ గూర్చి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఈసందర్భంగా డాక్టర్ రాజేశ్ కుమార్ మాట్లాడుతూ.ప్రతి బుదవారం, శనివారం, కిల్ కారి మొబైల్ అకాడమీ సంస్థ మొబైల్ ద్వారా అషాలకు కాల్ చేస్తారని, ఆ సమయంలో మీ గ్రామంలో గర్భవతులకు హాజరుపరచి ఆ కిల్ కారి మొబైల్ అకాడమీ కాల్ ద్వారా స్రీలకు గర్భవతి అయిన మాసం నుండి ప్రసవించు వరకు వారు తీసుకోవలసిన ఆహారం, జాగ్రత్తలు గూర్చి అవగాహన కల్పిస్తారని అషాలకు తెలియజేశారు. అదేవిధంగా ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్‌లో భాగంగా గ్రామాలలో 104 కార్యక్రమం నిర్వహించు రోజు ముందుగా గ్రామం నందు దండోరా వేయించి దీర్ఘకాలిక, స్వల్ప కాలిక రోగులను పరీక్షించి వారికి వైద్య సదుపాయం కల్పించాలని, అదేవిధంగా డోర్ టు డోర్ తిరిగి నడువ లేని స్థితిలో ఉన్న రోగులకు వైద్య సహాయం అందించాలని సూచించారు. అనంతరం ఏఎన్‌సీపీఎన్‌సీలకు న్యూట్రిషన్, మైక్రో న్యూట్రిషన్ గూర్చి ఆశాలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ రాజేశ్ కుమార్, సూపర్ వైజర్ రామలక్ష్మి, పిహెచ్ ఎన్.మేరి, బాలాజీ, వైద్య సిబ్బంది ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయం ఆకస్మిక తనిఖీ

**పెనుకొండ, ఫిబ్రవరి 07, మనంన్యూస్ :** పెనుకొండ పట్టణ ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలోని మూడవ సచివాలయాన్ని సబ్ కలెక్టర్ కే.కార్తీక్ మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయంలో పలు రికార్డులు పరిశీలించి సచివాలయ సిబ్బంది హాజరు నమోదును పక్కాగా ఉండాలని, ప్రతి ఉద్యోగి తగిన సమయంలో హాజరుకావాలని, రికార్డులన్నీ కచ్చితంగా నమోదు చేయాలని తెలియజేశారు.



# ఘనంగా గృహ సారథుల శిక్షణా కార్యక్రమం : ఎమ్మెల్యే

**నల్లచెరువు, ఫిబ్రవరి 07, మనంన్యూస్ :**
నల్లచెరువు మండల కేంద్రంలో గల గీతా మందిరం నందు నల్లచెరువు మండలానికి చెందిన నూతనంగా ఎంపికైన గృహ సారథులకు శిక్షణ కార్యక్రమాన్ని ఎంపీపీ రమణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కదిరి శాసనసభ్యులు డాక్టర్ పివి సిద్ధారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నూతనంగా ఎంపికైన గృహ సారథులకు అభినందనలు తెలిపారు. ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నూతనంగా నియమితులైన గృహ సారథులకు శిక్షణా తరగతులు నిర్వహించుకోవడం జరుగుతున్నదన్నారు. జగనన్న ఏవైతే హామీలు ఇచ్చారో వాటన్నిటిని గడిచిన మూడున్నర సంవత్సర కాలంలో 98.55శాతం హామీలను ప్రజల వద్దకు చేర్చారన్నారు. ఎటువంటి మధ్యవర్తిత్వం లేకుండా కేవలం అర్హత ప్రామాణికంగా లబ్ధిదారులు ఎంపిక చేసి నేరుగా వారి ఖాతాలలోనే సంక్షేమ ఫలాలు అందజేయడం జరుగుతున్నదన్నారు. రాష్ట్రంలో జగనన్న చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను విరివిగా ప్రజలలోకి తీసుకొకుపోవడమే లక్ష్యంగా మనం పని చేయాలన్నారు. ఈనెల 11వ తేదీ నుండి జెసిఎస్ మండల ఇన్‌చార్జ్, సచివాలయ కన్వీనర్లు సమన్వయంతో వాలంటీర్లతో కలిసి గృహ సారథులు ప్రతి ఇంటికి వెళ్లి జగనన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చేపట్టిన కార్యక్రమాలను వివరిస్తూ వారి అభిప్రాయాలను సేకరించాలన్నారు. సేకరించిన అభిప్రాయాలను బెరేజు చేసుకోవాలన్నారు. ఏది ఏమైతే నేమి జగన్మోహన్ రెడ్డి సంకల్పించిన ఆంధ్రప్రదేశ్ లో గల అన్ని అసెంబ్లీ స్థానాలు కైవసం చేసుకునే విధంగా ప్రతి ఒక్కరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ



కార్యక్రమంలో కదిరి నియోజకవర్గ మాజీ సమన్వయకర్త ఎస్ఎండి ఇస్మాయిల్, జడ్పిటిసి బసిరెడ్డి అనిత విశ్వనాథరెడ్డి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ నాగభూషణం, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్లు దశరథ రామయ్య నాయుడు, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ శంకర, వైస్ ఎంపీపీ నారాయణస్వామి, సింగల్ విండో అధ్యక్షులు జయచంద్రారెడ్డి, జెసిఎస్ మండల ఇన్‌చార్జ్ రాజశేఖర్, సుధాకర్ రెడ్డి, డైరెక్టర్లు ఆదిమూర్తి, చంద్రశేఖర్ రెడ్డి, సర్పంచులు పంచరత్నమ్మ, శ్రీనాథ్ రెడ్డి, యూసఫ్, అంజినమ్మ, హైటెక్ రమణ, ఎంపీటీసీలు, భాస్కర్ రెడ్డి, కో ఆప్షన్ బట్టి హైదర్ వలి, అగ్రి బోర్డ్ చైర్మన్ ముస్తఫా, మాజీ టెంపుల్ చైర్మన్ ఆనంద్ రెడ్డి, మాజీ సర్పంచులు రవికుమార్ రెడ్డి, యువనాయకులు సానే హరినాథ్ రెడ్డి, యనుమల హరినాథ్ రెడ్డి అక్బర్, విశ్వనాథరెడ్డి, సుధాకర్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# వడ్డే శ్రీరాములకు ఆర్థిక చేయూతనందించిన దళవాయి కుటుంబం

## - వైద్య ఖర్చుల నిమిత్తం రూ.40 వేలు అందజేత



**అనంతపురం, ఫిబ్రవరి 07, మనంన్యూస్ :**
కొత్తచెరువు మండల కేంద్రంలో ఉన్న వడ్డే శ్రీరాములు ముత్రాపిండాలవ్యాధితో బాధపడుతున్న ఆస్తులు అన్ని అమ్మి వ్యాధి నయం కోసం ఖర్చు పెట్టుకొని ఆర్థికంగా చితికి పోయినా శ్రీరాములు కుటుంబ సభ్యుల వ్యధ విని చలించిన శ్రీ వెంకటరమణ స్వామి బోర్ బండి అసోసియేషన్ సభ్యులు, అనంత, సత్యసాయి వడ్డెర సంక్షేమ సంఘం నాయకులు, దళవాయి కుటుంబసభ్యులైన వడ్డే దళవాయి వెంకటనారాయణ, వడ్డే సిమెంట్ పోలన్న, వడ్డే పెదమారెప్ప, ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి జరిపిటీ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో కొత్తచెరువు గ్రామ వడ్డెర కుటుంబసభ్యులు అందరూ కలసి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి 40వేల రూపాయలు వైద్య ఖర్చుల నిమిత్తం వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి జెడ్పిటి కృష్ణమూర్తి మాట్లాడుతూ.. యావత్ వడ్డెర జాతి ముద్దుబిడ్డలు ఇలాంటి అనారోగ్యంతో బాధపడుతూ ఆస్తులు పోగొట్టుకొని నిరాశకు గురైన వ్యక్తులకు దయార్ద్ర హృదయంతో వడ్డెర జాతి బిడ్డలందరూ స్పందించి వారి వారి శక్తి మేర ఆ కుటుంబానికి ఆదుకుంటే ప్రతి వడ్డెర జాతి బిడ్డ మెరుగైన వైద్యం చేయించుకుని ఆ కుటుంబాన్ని పోషించుకునే దానికి వెసులుబాటు కల్పించిన మైతామని ఈ సందర్భంగా అన్నారు. ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ.. మన వడ్డెర జాతి ముద్దుబిడ్డ అనారోగ్యంతో చితికి పోయి, ఆర్థికంగా చిక్కి పోయాడు అన్న విషయం తెలిసిన వెంటనే చెల్లించి ఈ గ్రామానికి రావడం జరిగిందని.. ఇతని కుటుంబ సభ్యులను ఇతని చూసిన వెంటనే ఇలాంటి సంఘటన వడ్డెర జాత బిడ్డకు రాకూడదని ఇలాంటి సమయంలో వడ్డెరలు అందరూ ఐకమత్యంతో ఇలాంటి వారికి చేయూత అందించి వారి కుటుంబాన్ని ఆదుకుంటే భగవంతుడు మనకు అన్ని విధాల సహకరిస్తాడని, వడ్డే శ్రీరాములు ఆయురారోగ్యాలు కలిగేలా భగవంతుని ప్రార్థిస్తున్నానని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వడ్డెర బిడ్డలందరు తలా ఓ చేయి వేసి ఇతని కుటుంబాన్ని ఆదుకుంటారని కుల బాంధవులందరికీ సమన్వయంగా విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కొత్తచెరువు వడ్డెర సంఘం నాయకులు సత్రం కాడ వెంకటేష్, శ్రీ సత్యసాయి జిల్లా వడ్డెర సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శిగోగుల చక్రపాణి, ఉపాధ్యక్షులు దండగల మారెప్ప, కుంచపు పెద్దన్న, ఆలకుంట్ల శ్రీనివాసులు, వెంకటరాముడు, మంకముతక విజయ్, గోగుల ఫణింద్ర, అద్దాల శ్రీనివాసులు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి : జిల్లా మలేరియా అధికారి

**శెట్టూరు, ఫిబ్రవరి 07, మనంన్యూస్ :**
మండల కేంద్రంలో గలస్థానిక ప్రభుత్వాసుపత్రిలో మంగళవారం ఆశా డే సందర్భంగా శెట్టూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా మలేరియా అధికారి ఓబులు సందర్శించారు. వైద్యాధికారి డాక్టర్ తరుణసాయి ఆధ్వర్యంలో జరిగిన ఆశా కార్యకర్తల సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఆశా కార్యకర్త తమ పరిధిలోని జనాభాలో ఉన్నవారి ఆరోగ్య పరిస్థితి గురించి ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఉండాలని, జ్వరం కేసు నమోదు అయిన వెంటనే సంబంధిత ఎఎన్‌ఎంలకు గానీ ఎంఎల్‌హెచ్‌పీలకు గానీ హెల్త్ అసిస్టెంట్‌లకు గానీ తెలియజేయాలని కోరారు. అదేవిధంగా ప్రతి శుక్రవారం డ్రైడే తప్పనిసరిగా పాటించాలని, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఎక్కడెక్కడ మురికిగుంతల ఉన్నాయో చూసి సంబంధిత పంచాయతీ సెక్రటరీకి చెప్పాలని, మురికినీటి నిల్వలు ఉన్న ప్రాంతాల్లో అబెట్ ద్రావణం చల్లాలని చెప్పారు. ఏదైనా ఒకే ఏరియాలో ఐదు కంటే ఎక్కువ జ్వరం కేసులు నమోదైతే వెంటనే ఆ ప్రాంతంలో వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని చుట్టుపక్కల యాభైకి పైగా ఇళ్ళల్లోని ప్రజలకూ రక్తపరీక్షలు చేయాలని సూచించారు. అదేవిధంగా దోమకాటు ద్వారా వచ్చే



మలేరియా, డెంగ్యూ, చికున్ గున్యా, ఫైలేరియా వ్యాధులు, కలుషిత నీటిద్వారా వచ్చే టైఫాయిడ్ వ్యాధులు రాకుండా జాగ్రత్తగా ఉండాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మలేరియా ఆఫీసు ఎంపీహెచ్‌ఈవో గిరిధర్ రెడ్డి, మలేరియా సబ్ యూనిట్ అధికారి అబ్దుల్ ఖాదిర్, సీహెచ్‌వో, సూపర్ వైజర్లు, హెల్త్ అసిస్టెంట్లు, ఎంఎల్‌హెచ్‌పీలు, ఎఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎర్రబల్లి రామకృష్ణారెడ్డి అనారోగ్యంతో మృతి

## - నివాళులర్పించిన టీడీపీ మాజీ ఎంపీ, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి



**గోరంట్ల, ఫిబ్రవరి 07, మనంన్యూస్ :**
మండల పరిధిలోని నార్సింపల్లి పంచాయతీ యర్రబల్లి గ్రామానికి చెందినమాజీ సర్పంచ్, గోరంట్ల పట్టణంలోని రామకృష్ణా థియేటర్ ప్రొప్రైటర్ రామక్రిష్ణరెడ్డి అనారోగ్య కారణాలవల్ల సోమవారం రాత్రి మృతి చెందారు. విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, హిందూపురం పార్లమెంట్ టీడీపీ మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, మాజీ కురుబ కార్పొరేషన్ చైర్ పర్సన్ సవితమ్మ రామకృష్ణారెడ్డి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి రామకృష్ణారెడ్డి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కక్కల రఘునాథరెడ్డి, సింగిరెడ్డిపల్లి సన్న, బూదిలి లక్ష్మీపతి, టవాల్ నరసింహులు, తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ రామకృష్ణారెడ్డి అనారోగ్యంతో మృతి

## - నివాళులర్పించిన టీడీపీ మాజీ ఎమ్మెల్యే బికే



**గోరంట్ల, ఫిబ్రవరి 07, మనంన్యూస్ :**
మండల పరిధిలోని నార్సింపల్లి పంచాయతీ యర్రబల్లి గ్రామానికి చెందినమాజీ సర్పంచ్, గోరంట్ల పట్టణంలోని రామకృష్ణా థియేటర్ ప్రొప్రైటర్ రామక్రిష్ణరెడ్డి అనారోగ్య కారణాలవల్ల సోమవారం రాత్రి మృతి చెందారు. విషయం తెలుసుకున్న శ్రీ సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పెనుగొండ అసెంబ్లీ నియోజకవర్గం టిడిపి మాజీ ఎమ్మెల్యే బీకే పార్థసారథి, పార్థసారథి అల్లుడు శశిభూషణ్ రామకృష్ణారెడ్డి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి రామకృష్ణారెడ్డి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి దేవా నరసింహులు, ఫిరోజ్ ఖాన్, అస్వర్థ రెడ్డి, వెంకట్ రెడ్డి, బొబ్బిలి రామ్మోహన్ తదితర టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# వేలంపాట వాయిదా..

## - మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున

**ధర్మవరం, ఫిబ్రవరి 07, మనంన్యూస్ :**
పట్టణంలోని నూతన కాయగూరల మార్కెట్ షాపింగ్ కాంప్లెక్స్ లోని అప్ స్టైర్స్‌లో గల 51 గదులకు వేలంపాటను మున్సిపల్ కమిషనర్ మల్లికార్జునతోపాటు ఇతర అధికారులు మంగళవారం ప్రారంభించారు. ఈ వేలంపాటకు దాదాపు 20 మంది దాకా వ్యాపారస్తులు హాజరైనారు. ఈ 50 యొక్క గదులకు గుడ్ విల్ 5 లక్షల నుండి 8 లక్షల వరకు మున్సిపల్ వారు నిర్ణయించారు. అదేవిధంగా బాడుగలో 40 శాతాన్ని రాయితీ కూడా ఇవ్వడం జరిగింది. ఈ మాట మేరకు కమిషనర్ బహిరంగ వేలం పాట ప్రారంభించగా, వ్యాపారస్తులు తమ విన్నపాన్ని విన్నవించుకున్నారు. బాడుగలో 40 శాతం తగ్గించే విధంగా కూడా గుడ్ విల్ లో కూడా తగ్గించాలని వారు కోరారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో మేడపైన వ్యాపారాలు జరిగే అవకాశాలు తక్కువగా ఉంటాయని, గుడ్ విల్ కు బాడిగకు తగ్గించాలని వారు తెలిపారు. దీంతో మున్సిపల్ కమిషనర్ వేలంపాటను వాయిదా వేసి, తిరిగి ఎప్పుడు వేలంపాట ఉంటుందన్న విషయాన్ని పేపర్ ప్రకటన ద్వారా తెలియజేశామని వారు తెలిపారు. ఈ కార్యక్రమములో మేనేజర్ ఆనంద్ తో పాటు మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రాయలసీమకు బీజేపీ ద్రోహం..

# సీఎం మౌనం.. ప్రతిపక్షం ఎటు నీ పయనం

**గోరంట్ల, ఫిబ్రవరి 07, మనంన్యూస్ :**
శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి కార్యాలయంలో రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ ముఖ్యుల సమావేశం సుగుణమ్మ అధ్యక్షతన రాయలసీమ కమ్యూనిస్టు నిర్వహించారు. ఈ సమావేశంలో ఆర్‌సిపి జిల్లా కార్యదర్శి డాక్టర్ నాగన్న మాట్లాడుతూ.. కేంద్రంలో అధికారంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్, కర్ణాటక ప్రాంతాల మధ్య ప్రాంతీయ చిచ్చుపెట్టి రాయలసీమ రైతాంగానికి తీరని ద్రోహం చేయడానికి కంకణం కట్టుకుందని, అందులో భాగంగా అప్పర్ భద్ర నిర్మాణానికి 5300 కోట్ల రూపాయల కేటాయించడం దుర్మార్గమైన చర్యగా రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ పేర్కొందని, గతంలో ఆల్మట్టి నారాయణపూర్ లాంటి ప్రాజెక్టులు నిర్మించి దిగువ ప్రాంతాలకు వర్షాధారిత సాగినీరు సహజసిద్ధంగా ప్రవహించే నదులకు అడ్డుకట్టలు వేసి సహజ న్యాయ సూత్రాలను తుంగలో తొక్కిందని, అదేవిధంగా పరగోడు డ్యాం నిర్మించి ఉమ్మడి అనంతపురం జిల్లా దక్షిణ ప్రాంతాన్ని దెబ్బతీసిందని, ఇంత జరుగుతున్న మన రాష్ట్ర పాలకులు సరైన సరైన స్పందించక వివాదాల ట్రిబినల్స్‌లో సరైన వాదన వినిపించక పోవడం వల్ల రాయలసీమ ప్రాంతం పూర్తిస్థాయిలో నష్టపోయిందని, గత రెండేళ్లుగా ఓ మోస్తారు నుంచి భారీ అతి భారీ వర్షాల వల్ల ఏదో చెరువులు కుంటలు నిండినాయి గాని చాలావరకు వర్షపు నీరు సముద్రం పాలయ్యిందని, ప్రజలు చిరకాల వాంఛ గాలేరు, నగిరి, హంద్రీనీవా నీ టికీ పూర్తి కాకపోవడం సిద్దేశ్వరం వద్ద అలుగునిర్మానం అసలు చేపట్టకపోవడం పాలకుల నిర్లక్ష్యానికి రాయలసీమ ప్రజాప్రతినిధుల అసమర్ధతకు సీమవాసులు మూల్యం చెల్లించాల్సి వస్తుందని, రాయలసీమ ప్రాంతంలో తాగునీటి ప్రాజెక్టుల పూర్తి కోసం కర్ణాటక ఆగడాలను అడ్డుకోవడం కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టడానికి పార్టీతో అన్ని రాజకీయ పార్టీలు కలిసి రావాలని. కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఆర్సిపి పుట్టపర్తి నియోజకవర్గం కార్యదర్శి మున్నా క ఆప్ కి ఆవాజ్ జిల్లా కార్యదర్శి టిఎండి ఇలియాస్, పుట్టపర్తి నియోజకవర్గం మహిళా కార్యదర్శి అంజనమ్మ, గంగులమ్మ, రాజమ్మ, ఆర్ఎస్ వైయఫ్ రాష్ట్ర అధ్యక్షులు అరుణ్ కుమార్, ఆర్టియు నాయకులు రంజిత్ కుమార్, లక్ష్మన్న తదితర నాయకులు పాల్గొన్నారు.




## పాఠశాలను సందర్శించిన అధికారులు



**డి.హీరేహాల్, ఫిబ్రవరి 07, మనంన్యూస్ :**
మండల పరిధిలోని సిద్దాపురం గ్రామంలో స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలను అనంత సంకల్పంలో భాగంగా స్థానిక మండల డెవలప్మెంట్ అధికారి భాస్కర్ బాబు, మండల విద్యాధికారి తిమ్మప్ప మంగళవారం ఆ పాఠశాలను సందర్శించి అక్కడి పదవ తరగతిని విద్యార్థులతో అనంత సంకల్పంలో భాగంగా వారితో సంభాషించారు. ఇందులో భాగంగానే విద్యార్థులకు పరీక్షలపై పలు వాటిపై అవగాహన కల్పిస్తూ ఇక పరీక్షకు 52 రోజులు మాత్రమే సమయం ఉన్నందున బాగా కష్టపడి చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణులై తల్లిదండ్రులకు, చదువు నేర్పించిన గురువులకు మీ గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని తెలియజేశారు. ఇందులో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న గోరుముద్దలో భాగంగా మధ్యాహ్న బోజనమును పరిశీలించినట్టు వారు తెలిపారు.

## గ్రామస్థాయి నుండి వైకాపా బలోపేతానికి కృషి

**- సర్పంచులు సంఘం అధ్యక్షులు దాసరి శ్రీనాథ్ రెడ్డి**



**నల్లచెరువు, ఫిబ్రవరి 07, మనంన్యూస్ :**
గ్రామ స్థాయి నుండి వైకాపా బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు దాసరి శ్రీనాథ్ రెడ్డి అన్నారు. మంగళవారం గృహ సారదులు సమావేశంలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంకల్పంచిన 175 టార్గెట్‌ను నెరావేర్చుటకు ప్రతి ఒక్క కార్యకర్త సైనికులుగా పని చేయాలని, మన శాసనసభ్యులు డాక్టర్ పివి సిద్దారెడ్డి నేతృత్వంలో సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేరుస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు.

# విద్యార్థులను వేధిస్తున్న నారాయణ కళాశాలలను సీజ్ చేయాలి



**- ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్**

**గుంతకల్లు, ఫిబ్రవరి 07, మనంన్యూస్ :**
ఫీజులు కోసం వేధిస్తున్న నారాయణ కళాశాలలను సీజ్ చేయాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు పేర్కొన్నారు. పట్టణంలోని నారాయణ కళాశాలలో ధర్నా చేపట్టారు. ఈ సంధర్భంగా ఏఐఎస్ఎఫ్ నియోజవర్గ అధ్యక్షుడు ఎన్.వేణుగోపాల్, నియోజకవర్గ ఆర్గనైజింగ్ కార్యదర్శి వి.వినోద్ మాట్లాడుతూ.. ఫీజులు కడతారా చస్తారనే పద్ధతిలో విద్యార్థులు భయాందోళన గురి చేస్తూ దుర్భసలాడుతున్న నారాయణ కళాశాల ప్రిన్సిపల్‌పై, కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకో వాలన్నారు. ఫిబ్రవరి 6న ఒక విద్యార్థిని చాలా అవమానంగా మాట్లాడిన లెక్చరర్‌పై చర్యలు తీసుకోవాలన్నారు. ఇలాంటి సంఘటన పునరాగం కాకుండా అధికారులు చొరవ తీసుకొని ఫీజుల కోసం వేధిస్తున్న నారాయణ కళాశాలలను వెంటనే సీజ్ చేయాలన్నారు. ఫీజులు కోసం భయంకరంగా వేధిస్తున్న నారాయణ డీజిఎం వెంకటరామిరెడ్డి పై క్రిమినల్ కేసు నమోదు చేయాలన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పట్టణ సహాయ కార్యదర్శిలు పి.అఖిల్, రాజ్ కుమార్, శ్యాంసుందర్, పట్టణ నాయకులు రాము, రాజేష్, షేక్షావలి, నాగేంద్ర, తేజ, చిన్న, వేణు, వంశీ, హర్షరఫ్ దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతి



**ధర్మవరం, ఫిబ్రవరి 07, మనంన్యూస్ :**
పట్టణంలోని చెరువులో మంగళవారం సాయంత్రం సుమారు 30-35 సంవత్సరాల లోపు వయసుగల గుర్తు తెలియని వ్యక్తి చెరువులో పడి మృతి చెందడం జరిగిందని వన్టౌన్ సీఐ సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ.. చెరువులో చేపలు పట్టే జాలరి వాళ్లు వారి గాలానికి మృతుడు తగులుకొనగా, చెరువు బయటకు తెచ్చి పోలీసులకు సమాచారం ఇవ్వడం జరిగిందన్నారు. వన్ టౌన్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం పంపడం జరిగిందని తెలిపారు. చనిపోయిన వ్యక్తి యొక్క వివరాలు ఇంకను తెలియాల్సి ఉందని వారు తెలిపారు. ఇది ఆత్మహత్య నా? ప్రమాదవశాత్తు చెరువులో పడ్డాడా? అన్న వివరాలను దర్యాప్తు చేయడం జరుగుతుందని తెలిపారు. ఆచూకీ తెలిసినవారు సెల్ నెంబర్ 9440796831కు సమాచారం అందించాలని వారు తెలిపారు.

# ఇదేమి కర్మ రాష్ట్రానికి కార్యక్రమానికి విశేష స్పందన

**బ్రహ్మసముద్రం, ఫిబ్రవరి 07, మనంన్యూస్ :**
మండల పరిధిలోని బైరవనితిప్ప గ్రామపంచాయతీలో గ్రామం నందు ఇదేమి కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరావు చౌదరి, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉపాధ్యక్షుడు తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కరణం రామ్మోహన్ చౌదరి, సీనియర్ నాయకుడు మోరేపల్లి మల్లికార్జున పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి కరణం రామ్మోహన్ చౌదరి మాట్లాడుతూ.. జగన్ అధికారం వస్తే జలకు సంక్షేమ పాలన అందిస్తా ఎన్నడూ కానీ విని ఎరుగని రీతిలో పాతకాలు అమలు చేస్తామని మాయ మాటలతో నమ్మించి అధికారంలోకి వచ్చిన జగన్ ప్రజలను మూడేళ్లుగా మోసం చేస్తూ ధరల భారాలు మోపుతున్నారని ధ్వజమెత్తారు. జగన్ రెడ్డి నిర్ణయం వల్ల రాష్ట్రమంతా మూడేళ్లుగా అల్లాడిపోతున్నారని వ్యక్తం చేశారు. నాడు అధికారం రావడం కోసం కల్ల బొల్లి మాటలు చెప్పి మోసం చేశారని మండి పడ్డారు. సామాన్యులు తరగతులు ప్రజలను ప్రతి ఒక్కరు వదలకుండా పైన ఏదో రూపంలో పన్ను వేసి ఖజానా నింపుకుంటా ప్రభుత్వం ఏదైనా ఉంది అంటే కేవలం జగన్ ప్రభుత్వమే అని విమర్శించారు. ఏమైనా జగన్ నిరంకుశ పాలన పట్ల ప్రజలు విసిగిపోయారని, మళ్లీ రాష్ట్ర ప్రజలు చంద్రబాబు నాయకత్వం కోరుకుంటూ ఉన్నారని, 2024లో ఉచితంగా తెలుగు దేశం పార్టీ వచ్చి చంద్రబాబు నాయుడు తెలుగుదేశం మళ్లీ బాబు నాయుడు మంత్రి ఖాయమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మోరేపల్లి మల్లికార్జున, బోరంపల్లి రామాంజనేయులు, మాజీ టిడిపి కన్వీనర్ విరుపాక్షి రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, తెలుగు దేశం కార్యకర్తలు ఉప్పలగుంట చిట్టప్ప, మాజీ సర్పంచ్ తిమ్మప్ప చౌదరి, పోలేపల్లి తిప్పేస్వామి, గుండెగానపల్లి నాగిరెడ్డి, బైరసముద్రం లింగప్ప, మంజునాథ, శాంతన్న, కుమార్, ఎస్సీ రామాంజనేయులు, హనుమంత రాయుడు, తిప్పేస్వామి, తదితరులు పాల్గొన్నారు.



## ఆర్మీకి వాలంటీరి రిటైర్మెంట్ ఘన స్వాగతం పలికిన గ్రామస్తులు

**విడపనకల్లు, ఫిబ్రవరి 07, మనంన్యూస్ :**
బీఎస్ఎఫ్ ఆర్మీ సైనికుడు వాలంటరీ రిటైర్మెంట్ ప్రకటించి విడపనకల్లుకు రావడంతో గ్రామస్తులు, తల్లిదండ్రులు, బంధువులు ఘనంగా స్వాగతం పలికారు. జి.వీరన్న, జి.పార్వతమ్మ దంపతుల కుమారుడు 2002 బీఎస్ఎఫ్ ఆర్మీలో జాయిన్ అయ్యారు. భారత ఆర్మీలో 2002లో జాయిన్ అయ్యి 2023 వరకు దేశ సంరక్షణ కోసం సేవ చేసి తల్లిదండ్రుల ఆరోగ్యం దృష్ట్యా 2023లో జనవరి 31న వాలంటరీ రిటైర్మెంట్ ప్రకటించారు. ఇతని సేవకు మెచ్చుకున్న గ్రామస్థులు పూల మాలలు వేసి డప్పులతో ఘనంగా ఆహ్వానం పలికారు.



# విద్యుత్ సమస్యలు లేకుండా చూడండి

## - సిబ్బందికి ఎమ్మెల్యే అనంత ఆదేశం

**అనంతపురం, ఫిబ్రవరి 07, మనంన్యూస్ :**
అనంతపురం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఎక్కడా విద్యుత్ సమస్యలు లేకుండా చూడాలని సిబ్బందికి ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఆదేశించారు. మంగళవారం ఆర్అండ్‌బి అతిథిగృహంలో ఆయన సమీక్ష నిర్వహించారు. అనంతపురం నియోజకవర్గంలో ఇప్పటి వరకు నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వంలో తన దృష్టికి వచ్చిన విద్యుత్ సంబంధిత సమస్యలు, పరిష్కారాలపై సమీక్షించారు. విద్యుత్ స్తంభాల మార్పు, కొత్త స్తంభాల ఏర్పాటు, ఇళ్లపై నుంచి విద్యుత్ తీగలు వెళ్తుండడం తదితర సమస్యలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని ఎమ్మెల్యే అనంత సూచించారు. ఇందుకు సంబంధించి ఎస్టిమేట్లు సిద్ధం చేయాలన్నారు. జనశక్తి నగర్, 1 నుంచి 5వ రోడ్డు, రాణినగర్‌లో ఎక్కువగా ఫిర్యాదులు వచ్చాయని, ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకున్నారని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఏప్రిల్ నాటికి ఫిర్యాదులన్నింటికీ పరిష్కారం చూపాలని స్పష్టం చేశారు. ఎక్కడ సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని, ఉన్నతాధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇప్పటి వరకు సుమారు 250 ఫిర్యాదులు రాగా 80 శాతం



పరిష్కారం అయినట్లు అధికారులు తెలియజేశారు. దీంతో మిగిలిన సమస్యలు కూడా త్వరగా పరిష్కరించాలని ఎమ్మెల్యే అనంత సూచించారు. నవోదయ కాలనీ, నారాయణపురం, రుద్రంపేట, టీవీ టవర్ తదితర ప్రాంతాల్లో ఎస్సీ, ఎస్టీలు అధికంగా ఉన్నారని, ఆ కాలనీలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఎక్కడా సమస్యలు లేకుండా చూడాలని, ఎస్సీ, ఎస్టీలకు ప్రభుత్వం నుంచి అందే ప్రయోజనాలు అందించాలని సూచించారు. సమీక్షలో ఈఈ రమేష్, అసిస్టెంట్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

# ఫీజుల కోసం విద్యార్థులను వేదిస్తున్న నారాయణ కళాశాల




**అనంతపురం, ఫిబ్రవరి 07, మనంన్యూస్ :**
ఫీజుల పేరుతో విద్యార్థులను మానసికంగా వేధిస్తున్న నారాయణ కళాశాల యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సీపీఐ అనుబంధం ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం టౌన్ డీఎస్పీ ప్రసాద్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ.. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నారాయణ కళాశాలల యాజమాన్యం విద్యార్థులతో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఫీజు చెల్లించడం ఒక రోజు ఆలస్యమైనా ఆ విద్యార్థులను తోటి విద్యార్థుల ఎదుట అవమానిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. దీంతో పలువురు విద్యార్థినీలు అవమానం భరించలేక ఆత్మహత్యలకు గురౌతున్నారని స్పష్టం చేశారు. నగరంలోని పాతఊరు బస్టాండ్ సమీపంలో ఉన్న నారాయణ కళాశాలలో భవ్యశ్రీ అనే ఇంటర్ విద్యార్థిని పట్ల యాజమాన్యం కర్కశంగా వ్యవహరించడంతో ఆమె ఆత్మహత్యకు పాల్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న భవ్యశ్రీ కేవలం 2,820 రూపాయల ఫీజు చెల్లించాల్సి ఉండగా.. ప్రతిరోజు విద్యార్థుల ముందే వేధించడంతో అవమాన భారంతో కళాశాల మిద్దెపై నుండి దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. దీంతో విద్యార్థి, ప్రజాసంఘాలు కళాశాల యాజమాన్యాన్ని ప్రశ్నించడంతో కుటుంబ సమస్యలతో భవ్యశ్రీ ఆత్మహత్యకు పాల్పడిందని బుకాయిస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. చనిపోయిన విద్యార్థిని సూసైడ్ లెటర్ వ్రాసిందని తమ వద్ద ఉందంటూ కళాశాల యాజమాన్యం కేసును తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. ఫీజు చెల్లించని పక్షంలో పరీక్షలు వ్రాయించే ప్రసక్తే లేదని కళాశాల యాజమాన్యం తెల్చి చెప్పడంతో ఆత్మహత్యకు పాల్పడ్డానని భవ్యశ్రీ చెప్పిన వాంగ్మూలం రికార్డ్ అయ్యిందని తెలిపారు. అయినా కళాశాల నిర్వాహకులు డీజీఎం వెంకటరమారెడ్డి, డీన్ బద్రి, ప్రిన్సిపల్ హిమబిందు సహా యాజమాన్యంపై ఇప్పటికీ కేసులు నమోదు చేయకపోవడం అన్యాయమన్నారు. విద్యార్థిని భవ్యశ్రీని ఆత్మహత్యకు పురికొల్పిన నారాయణ కళాశాల యాజమాన్యం, నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఆనంద్ కుమార్, నగర కార్యదర్శి మోహన్ కృష్ణ, నాయకులు ధనుంజయ, శ్రీకాంత్, లిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## 5వ వార్షికోత్సవం సందర్భంగా..

# నిత్యసురభి ట్రస్ ఆధ్వర్యంలో అన్నదానం

**అనంతపురం, ఫిబ్రవరి 07, మనంన్యూస్ :**
నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్ ఐదో వార్షికోత్సవం సందర్భంగా అనంతపురంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పేదలకు ట్రస్టు నిర్వాహకులు, ఇంజనీరింగ్ దంపతులైన పురుషోత్తమ మురళీకృష్ణ, నిర్మలమురళి ఆధ్వర్యంలో ఐసీడీఎస్ పీడీ శ్రీదేవి చేతుల మీదుగా మంగళవారం అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఇంజనీరింగ్ దంపతులు మాట్లాడుతూ.. ట్రస్ట్ సభ్యులు దాతల సహకారంతో నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్ ఐదు ఏళ్ళు పూర్తి చేసుకోవడం తమకు ఎంతో సంతోషంగా ఉందని వారు తెలిపారు. 2018 ఫిబ్రవరి 7న ఏర్పాటు చేసిన ఈ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇప్పటికీ ఎన్నో సేవా కార్యక్రమాలు చేశామని తెలిపారు. దేవుడు తమకిచ్చిన కొంతలో పేదలకు, దివ్యాంగులకు, వివాహాలకు ఆర్థిక సహాయంతో పాటు, నిత్యవసరాలు, అన్నదానం, రక్తదానం చేశామన్నారు. ఇలా ఐదేళ్లలో 554 వివిధ రకాల సేవ కార్యక్రమాలను నిర్వహించామన్నారు. 2022 జూన్ 19న నిస్సహాయ నిరాదరణ మహిళల కోసం "పుట్టినిల్లు" ఏర్పాటు చేశామన్నారు. ఆదరణ ఆదరవు కోల్పోయిన మహిళలకు పుట్టినిల్లులా మా ఆశ్రమం ఎల్లప్పుడూ ఉంటుందని చెప్పారు. పేదల వివాహాలకు ఆర్థిక సహాయంతో పాటు నిత్యవసర సరుకులు, మహిళలకు ఒడిబియ్యం, విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, ఆట వస్తువులతో పాటు సంస్థ స్థాపించినప్పటి నుంచి విద్యార్థులకు చదువు, నైతిక విలువలు, కుటుంబ బాధ్యతలు వీటి




గురించి చక్కని అవగాహన సదస్సులను ఇలా అనేక రకాలుగా నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవలందించామని గుర్తు చేసుకున్నారు. దాతల సహకారంతో మరింత మంది పేదలకు సహాయం చేయడానికి నిత్యసురభి నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఐదేళ్ల ప్రయాణంలో సహకరించిన ప్రతి ఒక్కరికి వారు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులోనూ నిరంతరం అందరి సహకారం ట్రస్ట్‌కు ఉండాలని వారు కోరారు. ట్రస్ట్ చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని ఐసీడీఎస్ పీడీ శ్రీదేవి తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మల్లీశ్వరి, అంజలి, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## పశువులకు ఆవాసాలుగా అంగన్‌వాడి కేంద్రం



**కూడేరు, ఫిబ్రవరి 07, మనంన్యూస్ :**
మండల పరిధిలోని కలగళ్ల గ్రామంలో స్థానిక ఎస్సీ కాలనీలోని ఒకటో అంగన్వాడి సెంటర్ దాదాపు సంవత్సరం కాలంగా శిథిలావస్థకు చేరుకుంది. అధికారులు మాత్రం పట్టించుకున్న పాపాన పోలేదు. వివరాల్లోకెళ్తే.. ఇక్కడ ఉన్న అంగన్వాడి సెంటర్ పూర్తిగా దెబ్బతింది. ఇక్కడ దాదాపు ఈ అంగన్వాడి సెంటర్‌కు పిల్లలు, గర్భవతులు వస్తూ ఉంటారు. ఈ సెంటర్ పూర్తిగా దెబ్బతిన్నడంతో అంగన్వాడీ టీచర్ ఆయాలు ప్రత్యామ్నాయంగా వేరొక గదిని అద్దెకు తీసుకొని సెంటర్ నడిపిస్తున్నారు. కాకపోతే అధికారుల ఎంత నిర్లక్ష్యం వైఖరి ఉందంటే ఈ గ్రామంలో గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమం జరిగిన నియోజకవర్గ ఇన్‌చార్జ్ విశ్వేశ్వర్ రెడ్డి దృష్టికి కూడా తీసుకుపోలేదు. దీని పుణ్యమా అని ఇదే అదునుగా భావించి సెంటర్ ఎప్పుడు తీస్తారో ఎప్పుడు ఉంటుందో ఎప్పుడు మూసివేస్తారో ఆగమ్య గోచనేయకరంగా ఉంది. దయచేసి అధికారులు ఇప్పటికైనా స్పందించి ఈ యొక్క పాత భవనానికి నిధులు మంజూరు చేసి మరమ్మత్తులు చేయించాలని గ్రామ మహిళలు ప్రజలు కోరుకుంటున్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా డే సమావేశం



**కూడేరు, ఫిబ్రవరి 07, మనంన్యూస్ :**
మండల పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆశాడే సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ప్రోగ్రాం అధికారి డా.సుజాత, జిల్లా జాతీయ ఆరోగ్య సంస్థ అధికారి డా.చెన్న కేశవులు హాజరయ్యారు. ఈ సమావేశంలో ఆశాలకు, ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీ / సీహెచ్‌ఓలకు మాతృ శిశు మరణాలు తగ్గించడానికి, గర్భవతులకు ప్రమాదకర లక్షణాలు, రక్త హీనతను త్వరగా గుర్తించి, అలాగే సురక్షిత ప్రసవం జరుగునట్లు, ప్రతి నెల జరుగు ప్రధాన మంత్రి సురక్ష అభియాన్ కార్యక్రమంలో గర్భవతికి పరీక్షలు జరపాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ ఆర్.వి.సరిత, సీహెచ్‌ఓ టీ.మోహన్ బాబు, సీహెచ్‌ఓ ఎన్.వరలక్ష్మి, సూపర్వైజర్ వెంకటలక్ష్మి, దేవకరునమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అపరిశుభ్రతకు మారు పేరు ప్రభుత్వ కళాశాల

**ఉరవకొండ, ఫిబ్రవరి 07, మనంన్యూస్ :**
ఉరవకొండ పట్టణంలోని ప్రభుత్వ కళాశాలలో అపరిశుభ్రతకు మారుపేరుగా ఉందని వివిధ విద్యార్థి సంఘాల నాయకులు మంగళవారం కళాశాల ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. జూనియర్ కళాశాలలో అడుగడుగునా అపరిశుభ్రత తాండవిస్తోందని ఆరోపించారు. చదువుల తల్లి విగ్రహం



చుట్టూ అపరిశుభ్రత ఉన్నా తగు చర్యలు తీసుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ ప్రిన్సిపాల్ కార్యాలయం ఎదుట వారు బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సిద్దు మాట్లాడుతూ.. కళాశాల గదుల్లో కళాశాల ముంగిట అపరిశుభ్రత తాండవిస్తోందని తాము అనేకమార్లు ప్రిన్సిపాల్ దృష్టికి తెచ్చామన్నారు. ప్రిన్సిపాల్‌కు చీమకుట్టినట్టైనా లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.